ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# విజయవంతంగా 66వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం



**ముఖ్య అతిథిగా పాల్గొనీ మెడికల్ క్యాంప్ ప్రారంభించిన విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి.**















**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 29:**

పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆద్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 66వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తండ్రి పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి పదెకరాల పొలంలో పెద్దిరెడ్డి ట్రస్ట్ తరఫున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన తండ్రి లక్ష్యమని



చెప్పారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమనీ అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 66వ మెగా వైద్య శిబిరంలో 1000 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్ షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి, ముక్కు, గొంతుకు సంబందించిన జబ్బులకు, దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.











ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సోమవారం 30 మార్చి 2026

# ఘనంగా తెలుగుదేశం పార్టీ
# 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి,**
**38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చ్ 29:**
నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్,నందమూరి నగర్ నగర్ నందు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు స్థానిక మంత్రి ఎన్ ఎండి.ఫరూక్, వారి కుమారులు ఎన్ ఎండి.ఫిరోజ్,ఫయాజ్ ఆదేశాల మేరకు మా వార్డు వై.యస్.ఆర్ నగర్,నందమూరి నగర్ నందు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. అని ఆయన అన్నారు.ఆనాడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారు అని ఈనాడు పార్టీ సిద్ధాంతాలను,గౌరవాలను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలబెడుతున్నారు. అని ఆయన అన్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి వర్యులు,మా స్థానిక మంత్రి వర్యులు అడుగుజాడలో మేము అందరం నడుచుకుంటూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటామని ఆయన అన్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేసి అందరికి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మరాఠీ సూరి,తాటికొండ మహేష్ బాబు,వడ్డే నాగేంద్ర,సౌభాగ్యవతి, హిమామ్ హుస్సేన్, నారాయణ, ఉమా కాంతయ్య, మేషక్,షబ్బీర్, లక్షమయ్య,ప్రసాద్ రెడ్డి,గౌస్,సురేంద్ర గౌడ్,కసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, గౌండా ఖలీల్,చందు,మల్లయ్య తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కదిరిలో వైభవంగా తెలుగుదేశం పార్టీ
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**తెలుగుదేశం పార్టీ కదిరి అబ్జర్వర్ షేక్ వాహిద్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరు.**

**ఆంధ్ర ప్రగతి కదిరి మార్చ్ 29:**
తెలుగు దేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కదిరి నియోజకవర్గంలో ఘనంగా ఆవిర్భావ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమం కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది.మొదటగా తెలుగు దేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత “మా తెలుగు తల్లి” గీతాన్ని ఆలపించారు. తదనంతరం తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు ప్రతిజ్ఞ చేశారు.తదుపరి తెలుగు దేశం పార్టీ కోసం కృషి చేసిన 10 మంది కార్యకర్తలను సన్మానించారు.

ఈ సందర్భంగా మంగళగిరి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఆవిర్భావ సభను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా అందరూ వీక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కదిరి ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకట ప్రసాద్, కదిరి నియోజకవర్గ పరిశీలకులు వహీద్ హుస్సేన్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి, రాష్ట్ర స్వచ్ఛ భారత్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ బానో, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్ నాయుడు, కదిరి టౌన్ కన్వీనర్





ఇర్ఫాన్, మండల కన్వీనర్లు, టీడీపీ పార్టీ మండల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, సంక్షేమం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్, పరిశ్రమల అభివృద్ధి, మహిళలకు ఆస్తి హక్కులు, బడుగు బలహీన వర్గాల రాజకీయ ప్రతినిధ్యం, ఫ్యాక్షన్ నిర్మూలన వంటి అంశాల్లో తెలుగు దేశం పార్టీ చేసిన సేవలను ప్రస్తావించారు. ఈ అన్ని అభివృద్ధులు తెలుగు దేశం పార్టీ ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు.





